శ్రీరస్తు శుభమస్తు

శ్రీ అంబాష్టకమ్

(శ్రీ రాజరాజేశ్వరీ అష్టకమ్)

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



అంబాష్టకమ్(శ్రీ రాజరాజేశ్వరీ అష్టకమ్) - భావార్థముతో.

01.అంబా శాంభవి చంద్రమౌళిరబలా ఽ (అ)పర్ణా ఉమా పార్వతీ
కాళీ హైమవతీ శివా త్రినయనీ కాత్యాయనీ భైరవీ।
సావిత్రీ నవయౌవనా శుభకరీ సామ్రాజ్యలక్ష్మీప్రదా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

అంబా = గుణత్రయమునకు కారణభూతురాలు. - శాంభవి = శంభుని భార్య శాంభవి. - చంద్రమౌళి రబలా = చంద్రకళను మౌళిని దాల్చిన పార్వతి. - అపర్ణా = (అప+ఋణ) పోయిన ఋణము గలది. - ఉమా = 'ఉ' అనగా 'శివ' వాచకము; 'మా' అనగా లక్ష్మి 'ఉమా' యనునది దేవీ ప్రణవము ('ఓం' అనినను, 'ఉమా' యనినను ఒకటే యర్థము). - పార్వతీ = పర్వతరాజగు హిమవంతుని కుమార్తె. - కాళీ = దక్షయజ్ఞసమయములో తండ్రిపై కోపించిన సతియే కాళీ. - హైమవతీ = పార్వతి. - శివా = శివ వామాంకస్థ; సర్వమంగళదాయిని. - త్రినయనీ = సోమ సూర్యాగ్ని రూపములగు త్రినేత్రములు గలది. - కాత్యాయనీ = కతుడను మహర్షి పుత్రిక కాత్యాయని. - భైరవీ = భైరవుడగు పరమశివుని భార్య భైరవి. - సావిత్రీ = జగత్ప్రసూతియగు శివుని భార్య. - నవయౌవనా = నిత్య యౌవ్వనము కలది. - శుభకరీ = పుణ్యమునే చేయునది. అత్యంత శుభకరమైన మోక్షము నిచ్చునది. - సామ్రాజ్య లక్ష్మీప్రదా = రాజసూయ యాగ మొనర్చినవాడు పొందునంతటి సంపదను ప్రసాదించునది. - చిద్రూపీ = జాగ్రదావస్థకు, సుషుప్తికి మధ్యగల తురీయ సమమగు స్థితి 'చితి' యనబడును. ఆ రూపము గలది. - పరదేవతా = అవ్యక్తముల స్వరూపమైనది. భగవతీ = సమగ్ర ఐశ్వర్యమును , ధర్మము, యశస్సు, లక్ష్మి, జ్ఞానము, విజ్ఞానము అను ఈ ఆరింటిని ఇచ్చునది. - రాజరాజేశ్వరీ = దేవతలకు రాజులకును ఈశ్వరి.

- - - - - -

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

02. అంబా మోహిని దేవతా త్రిభువనీ ఆనందసందాయినీ
వాణీ పల్లవపాణి వేణుమురళీగానప్రియా లోలినీ।
కళ్యాణీ ఉడురాజబింబవదనా ధూమ్రాక్షసంహారిణీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

మోహిని = అమృతమధన కాలమున విష్ణుమూర్తి మోహిని రూపమును దాల్చెను తద్భిన్నమైన దేవి. - దేవతా = బ్రహ్మ విష్ణ్వాది దేవతా స్వరూపురాలు. - త్రిభువనీ = మూడు భువనములను పాలించునది. - వాణీ పల్లవ పాణి = చిగురుటాకుల వంటి హస్తములు గలది. - కళ్యాణీ = కళ్యాణము నొసంగునది. మంగళకరురాలు. - ఉడురాజబింబ వదనా = చంద్రబింబమువంటి ముఖము కలది. - ధూమ్రాక్ష సంహారిణీ = ధూమ్రాక్షుడను రాక్షసుని సంహరించినది. ---

- - - - - -

03. అంబా నూపురరత్నకంకణధరీ కేయూరహా(హే)రావళీ
జాతీచంపకవైజంతిలహరీ గ్రైవేయకైరాజితా।
వీణా(గాన)వేణువినోదమండితకరా వీరాసనేసంస్థితా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

నూపుర రత్న కంకణధరీ = కాలికి రత్నమయ కంకణములను ధరించినది. - కేయూర హారావళీ = భుజములయందు హారములు ధరించినది. - వీణావేణు వినోదమండితకరా = వీణను, వేణువును చేతులయందు అలంకరింప బడినది. - వీరాసనా సంస్థితా = వీరాసనముపై కూర్చుండినది. ---

- - - - - -

04. అంబా రౌద్రిణి భద్రకాళీ బగలా జ్వాలాముఖీ వైష్ణవీ
బ్రహ్మాణి త్రిపురాంతకీ సురనుతా దేదీప్యమానోజ్జ్వలా।
చాముండా శ్రితరక్షపోషజననీ దాక్షాయణీ పల్లవీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

రౌద్రిణి, భద్రకాళీ, బగలా, జ్వాలాముఖీ, వైష్ణవి, బ్రహ్మాణీ, త్రిపురాంతకీ, చాముండా, దాక్షాయనీ, పల్లవీ - అనునవి శ్రీదేవి యొక్క వివిధ రూపములు.

- - - - - -

05. అంబా శూల ధనుః కుశాంకుశధరీ అర్ధేందుబింబాధరీ
వారాహీ మధుకైటభప్రశమనీ వాణీరమాసేవితా।
మల్లద్యాసురమూకదైత్యమథనీ మాహేశ్వరీ అంబికా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

శూలధనుః కుశాంకుశధరీ = శూలమును, ధనస్సును, త్రాడును, అంకుశమును ధరించినది. - అర్ధేందు బింబాధరీ = అర్ధచంద్రుని (చంద్రరేఖను) ధరించునది. - వారాహీ = శ్రీ లలితా పరమేశ్వరికి సేనాధికారిణి. - మధుకైటభ ప్రశమనీ = మధుకైటభులను అసురులను మట్టుబెట్టినది - వాణీరమా సేవితా = సరస్వతీ, లక్ష్మీ యను దేవతలచే సేవింపబడునది. - మల్లాద్యాసుర మూకదైత్యశమనీ = మల్లుడు మొదలగు అసురుల గుంపులను సంహరించినది. - మహేశ్వరీ = మిక్కిలి గొప్పదైన ఈశ్వరి మహేశ్వరి. - అంబికా = అంబయే అంబిక, జగన్మాత.

- - - - - -

06. అంబా సృష్టివినాశపాలనకరీ ఆర్యా విసంశోభితా
గాయత్రీ ప్రణవాక్షరామృతరసః పూర్ణానుసంధీకృతా।

Kiron Type Institute

ఓంకారీ వినుతాసుతార్చితపదా ఉద్దండదైత్యాపహా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

గాయత్రీ, ప్రణవాక్షరామృతరసః, పూర్ణాను సంధీకృతా = గాయిత్రీ ప్రణవాక్షరము లనబడు అమృతరసముతో సంపూర్ణంగా అనుసందీకృతము గావింపబడినది.

\- - - - - -

07. అంబా శాశ్వత ఆగమాదివినుతా ఆర్యా మహాదేవతా
యా బ్రహ్మాదిపిపీలికాంతజననీ యా వై జగన్మోహినీ।
యా పంచప్రణవాదిరేఫజననీ యా చిత్కళామాలినీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

బ్రహ్మాది పిపీలకాంత జననీ = బ్రహ్మమొదలు పిపీలకము వరకు జన్మనిచ్చినది. - పంచప్రణవాది రేఫజననీ = పంచ ప్రణవాక్షరములు, 'హ్రీం'కారము అను పవిత్ర ప్రణవాక్షరములను సృజించినది.

\- - - - - -

08. అంబాపాలిత భక్తరాజదనిశం అంబాష్టకం యః పఠేత్
అంబాలోకకటాక్షవీక్ష లలితం చైశ్వర్యమవ్యాహతమ్।
అంబా పావనమంత్రరాజపఠనాదంతే చ మోక్షప్రదా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

ఓ అంబా! ఏ నీ భక్తుడు ఎల్లప్పుడు భక్తితో నీ మంత్రరాజమైన ఈ స్తోత్రమును పఠించునో వానికి రాజరాజేశ్వరీ దేవి కృపాకటాక్ష వీక్షణము, ఐశ్వర్యము లభించును.

\- - - - - -

\- - - - - ఇతి శ్రీ రాజరాజేశ్వర్యష్టకం సంపూర్ణమ్ - - - - -

\- - - = - - -

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్


(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)